




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ట్రూఅప్ పేరిట ప్రభుత్వం కరెంటు ఛార్జీలను పెంచేసింది. 2023 ఏప్రిల్ నుంచి విద్యుత్ ఛార్జీలను పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. యూనిట్‌కు సగటున 23 పైసల చొప్పన పెంపుదల అనివార్యమైంది. జిల్లాపై రూ.రెండు కోట్ల మేర భారం పడింది. జిల్లాలోని వ్యవసాయ అనుబంధ రంగాలైన ఆక్వా కల్చర్, రొయ్యల సాగు, కోళ్ల పరిశ్రమ, గృహావసరాలు, కమర్షియల్, ఇండస్ట్రియల్, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయ సర్వీసుల వరకు విద్యుత్ కనెక్షన్లన్నింటికీ కరెంటు ఛార్జీల పెంపు ఖాయమని తేలిపోయింది. ప్రభుత్వం పేద, ధనిక తారతమ్యం పాటించకుండా ట్రూఅప్ ఛార్జీలను బాదేయడం పట్ల విమర్శల వర్షం కురుస్తోంది.

ట్రూ'అప్'...షాక్!



యూనిట్‌కు రూ.23 పైసలు పెంపు
జిల్లాపై రూ.2.5 కోట్ల భారం
ఏప్రిల్ నుంచి పెంపు



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 10.85 లక్షల విద్యుత్ సర్వీసులు ఉన్నాయి. ఇందులో 7.96 లక్షల గృహాల విద్యుత్ కనెక్షన్లు, 85.8 వేల వాణిజ్య కనెక్షన్లు, 4,211 పరిశ్రమల కనెక్షన్లు, 2.70 లక్షల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాల సర్వీసులు, 1.71 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలో హెచ్‌విడిఎస్ 267 సబ్‌స్టేషన్ల పరిధిలో ఆరు కేటగిరీలుగా విద్యుత్ కనెక్షన్లను విభజించారు. వీటిన్నింటి పరిధిలోని కనెక్షన్లన్నింటికీ ట్రూఅప్ ఛార్జీల పెంపును వర్తింపజేసింది. ఫలితంగా రాష్ట్రప్రభుత్వానికి పేద, ధనికలనే తేడాలు లేకుండా ధనికులపై ప్రేమను ఒలకబోయడం తాను ధనికుల పక్షపాతిని అనే ముద్రను స్థిరం చేసుకుందనే విమర్శను సుస్థిరం చేసుకుందని చెప్పవచ్చు.

2014 నాటి భారం షురూ!

2014 నుంచి 2019 వరకు వచ్చిన ఆర్థిక నష్టాలను భర్తీ చేయడంలో భాగంగా ట్రూప్‌ఛార్జీలను పెంచేసింది. 2022 ఆగష్టు నుంచి 2025 జులై వరకు యూనిట్‌కు రూ.23 పైసలు చొప్పున పెంచేసింది. 2025 జులై వరకు ప్రతి నెలా ట్రూఅప్ పేరిట అదనపు ఛార్జీలను వసూలు చేయనుంది. ఈ ఏడాది మార్చిలో 10.96 లక్షల యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. నెలకు ట్రాన్స్‌కో ఆదాయం రూ.70 కోట్ల వసూలైంది. 2023 ఏప్రిల్‌లో 11 లక్షల యూనిట్లు వినియోగం కానుందని అంచనా. జిల్లాపై సుమారు రూ.2.5 కోట్లకు పైగా భారం పడనుంది. నెలకు రూ.72.5 కోట్ల మేర ఆదాయం సమకూరనుంది.

పేదలను కొట్టి..

ట్రూఅప్ ఛార్జీల పెంపుదల సామాన్యులను సమిదలుగా మార్చాయనే వాదన వినిపిస్తోంది. జిల్లావ్యాప్తంగా బిపిఎల్ కేటగిరీ కింద ఎనిమిది లక్షల కుటుంబాల వరకు ఉన్న సంగతి తెలిసిందే. పేదల ప్రభుత్వమని చెప్పుకునే పాలకులు ఇటువంటి సామాన్యులను ఛార్జీల పెంపుదల నుంచి మినహాయించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది ప్రస్తుత ట్రూఅప్ ఛార్జీల పెంపు విషయంలో జిల్లాలోని 85 వేల కమర్షియల్ విద్యుత్ కనెక్షన్లు, 4,211 పరిశ్రమల విద్యుత్ కనెక్షన్ల మీద ట్రూఅప్ ఛార్జీల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడం సముచితం. ఇటువంటి ఆలోచన చేయకుండా సామాన్య విద్యుత్ వినియోగదారుల మీద ట్రూఅప్ ఛార్జీల భారాన్ని వేయడం పట్ల సర్వత్రా విమర్శల వర్షం కురుస్తోంది.

గత పెంపుదలకు భిన్నంగా

గత కరెంటు ఛార్జీల పెంపునకు భిన్నంగా ఛార్జీలను పెంచింది. గతంలో కరెంటు ఛార్జీల పెంపుదలను పరిశీలిస్తే శ్లాబ్ రేట్ల ప్రకారం పెంచేయడం తెలిసిందే. దీన్నిబట్టి గమనిస్తే పేదల విద్యుత్ వినియోగం పరిమితం. దీన్నిబట్టి పేదలపై భారం పరిమితంగానే ఉండేది. తాజా ట్రూఅప్ ఛార్జీల విషయంలో పేద, ధనిక కనెక్షన్లనే తారతమ్యం లేకుండా ఛార్జీల పెంపు అనివార్యమైంది. జిల్లాలోని కమర్షియల్, విద్యుత్ కనెక్షన్లపై ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేయడానికి బదులుగా కరెంటు కనెక్షన్లన్నింటికీ ఛార్జీలను పెంచడంపై విమర్శల వర్షం కురుస్తోంది. టెలిస్కోపిక్ వినియోగదారులకు వాత పెట్టనుందని అర్థమవుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో దళిత కాలనీల్లో ఒక బల్బును ఉపయోగించుకునే అవకాశం కల్పించింది. ప్రస్తుత ప్రభుత్వం ఆయన ప్రవేశపెట్టిన ఒక బల్బు ఉచిత విద్యుత్ వినియోగ పథకానికి తిలోదకాల్చింది. ఫలితంగా లక్ష మందికిపైగా ఒక బల్బు లబ్ధిదారులు నష్టవడం తెలిసిందే. తాజా ఛార్జీల పెంపుదలతో దళితుల పైనా భారం పడడం ఖాయమని తేలిపోయింది. ఛార్జీల పెంపును పరిశీలిస్తే సామాన్య, పేద, దళిత, అనే తేడా లేకుండా ఛార్జీల భారం ఖాయమని తేలిపోయింది.

ప్రజలకు మెరుగైన సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీల పరిష్కార విధానంలో మరింత బాధ్యత పెరిగిందని కలెక్టర్ గిరీష అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి గంగాధరరావుతో కలిసి కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. 1902కి వచ్చే ఫిర్యాదుల విషయంలో అత్యంత శ్రద్ధ చూపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. అర్జీల ద్వారా పరిష్కారానికి సాధ్యం కాని సమస్యలను 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసి వేగవంతమైన, నాణ్యమైన పరిష్కారాన్ని పొందవచ్చన్నారు. ప్రత్యేకంగా నియమించిన సీనియర్ లెవెల్ ఐఎఎస్ అధికారులు నెలకు రెండు పర్యాయాలు జిల్లాల్లో పర్యటించి ఈ కార్యక్రమం అమలు తీరును పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టు విధానం ద్వారా నాణ్యమైన, సంతృప్తికరమైన, పారదర్శకమైన పరిష్కారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్పందన గ్రీవిన్స్ కార్యక్రమం కంటే బెటర్‌గా అర్జీల పరిష్కారం అందుతుందన్నారు. 1902 కాల్స్ స్వీకరణ, ఐవిఆర్ఎస్ ఎస్ఎంఎస్. సందేశంతో మల్టిబుల్, ఫీడ్ బ్యాక్, అప్‌డేట్ సమాచారం ఎప్పటికప్పుడు హెల్ప్ డెస్క్ కంట్రోల్ రూమ్ నుండి అందుతుందని పేర్కొన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను ముఖ్యమంత్రి స్వీయ పరిశీలనలో సిఎంఒ స్థాయి నుండి నేరుగా సచివాలయాల పరిధిలోని ఆయా శాఖల విభాగాల వరకు సీనియర్ అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయిలో పరిష్కారాలను చూపడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఆడిట్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ, రాయచోటి ఆర్‌డిఒ, రాయచోటి ఇఒపిఆర్‌డి, రాయచోటి డిప్యూటీ తహశీల్దార్ (సివిల్ సప్లై), రాయచోటి ఏరియా ఆస్పత్రి సివిల్ సర్జన్ సభ్యులుగా ఉంటారన్నారు. ఈ టీమ్ ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి, విశ్లేషణ చేయడంతో పాటు 15 రోజులకు ఒకసారి సంబంధిత నివేదికలను కలెక్టర్, ఎస్‌పిలకు అందిస్తారని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారం ఎంత మేర జరుగుతుందనేది స్పష్టం అవుతుందన్నారు. ఒకవేళ పరిష్కారం కాకుండానే ఫిర్యాదులను అధికారులు క్లోజ్ చేసినట్లయితే సంబందిత ఫైల్‌ను పైస్థాయి అధికారి తిరిగి ఓపెన్ చేసే రైట్స్ టీమ్‌కు ఉంటుందన్నారు. మంగళవారం జగనన్న చెబుదాం కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. స్పందన ఫిర్యాదుల కార్యక్రమం ద్వారా జిల్లాలో 15,806 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ పాల్గొన్నారు.

పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రోత్సాహం

పాల కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



పాల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : పాడి పరిశ్రమ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గాలివీడు రింగ్ రోడ్డు-కడప బైపాస్ రహదారిలో కర్నూలు మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో విజయ పాల డెయిరీని కర్నూలు మిల్క్ యూనియన్ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో పాల ఉత్పత్తుల పెంపుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పశువ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పాల డెయిరీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. డెయిరీ నిర్వాహకులు క్రమం తప్పకుండా రైతులుకు పాల బిల్లులు చెల్లించాలని, రైతులను ప్రోత్సాహించాలన్నారు. అమూల్, విజయ డెయిరీల ఏర్పాటుతో రైతులకు మంచి పాల రేట్లు వచ్చాయని తెలిపారు. కర్నూలు మిల్క్ యూనియన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి పాడి రైతుకు ఒక లీటరుకు రూ.3 చొప్పున బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు మిల్క్ యూనియన్ ఎమ్‌డి ప్రదీప్ కుమార్, డిడి నాగరాజేష్, అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు రియాజ్, ప్లాంట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస కుమార్, ఫీల్డ్ ఇన్‌ఛార్జి బాల సుబ్బయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులతో నాయకులు

కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-రాయచోటి

రాహుల్ గాంధీ జోడోయాత్రలో యువతకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తారని రాయచోటి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఎస్.అల్లా బకాష్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 21 మంది యువ నాయకులను పార్టీలో చేర్చుకున్నట్లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరజు పార్టీ కండువా ధరించినప్పటి నుంచి పార్టీలో పలు రకాలుగా మార్పులు వచ్చాయన్నారు. నియోజకవర్గాలుగా నాయకులు ఎన్నుకోవడం జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కర్ణాటక ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందులో భాగంగానే ఆంధ్ర రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పెట్టిన మేనిఫెస్టో దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. 2024లో రాబోయేది కాంగ్రెస్ పార్టీ నేనన్నారు. పార్టీని అభివృద్ధి చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాయకులను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎపిసిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖదీర్ పాల్గొన్నారు.

'పది' రీకౌంటింగ్‌కు గడువు పొడిగింపు

రాయచోటి: జిల్లాలోని ఉన్న తపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పదవ తరగతి ఫలితాలు సంబంధించి విద్యార్థులకు వచ్చిన మార్కులకు సంబంధించి రీ-వెరిఫికేషన్, రీ-కౌంటింగ్ కొరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఈ నెల 13వ తేదీ వరకు గడువు ఇచ్చారని ఇన్‌ఛార్జి డిఇఒ ప్రసాద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మార్కుల రీవెరిఫికేషన్‌కు రూ.వెయ్యి, రీ-కౌంటింగ్‌కు రూ.500 సిఎఫ్ఎంఎస్‌లో చలానా కట్టి దరఖాస్తులను ప్రధానోపాధ్యాయుల సంతకం చేయించి డిఇఒ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. 13వ తేదీ తరువాత ఎటువంటి పరిస్థితిలో దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి విద్యార్థులు సద్వినియం చేసుకోవాలని పేర్కొన్నారు.

పెన్షనర్లు ఇకెవైసి పూర్తి చేసుకోవాలి : ఎస్‌టిఒ

పీలేరు: 2023 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ పెన్షనర్లు ఇకెవైసి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పీలేరు ఉప ఖజానా కార్యాలయాధికారి భరణి కుమారి తెలిపారు. బుధవారం ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశం ఎస్‌టిఒ ఉద్యోగులతో కలిపి నిర్వహించారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు 590 మంది పెన్షనర్లు మాత్రమే ఇకెవైసి పూర్తి చేసుకొన్నారని, మరో 750 మందికి పైగా మిగిలి ఉన్నారని పేర్కొన్నారు. చాలామంది నెట్ సెంటర్లలో ఇకెవైసి చేసికొన్నారని తెలిపారు. వారి సిఎఫ్ఎంఎస్ నెంబర్ల ద్వారా చెక్ చేయించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అవి అస్సలు ఎస్‌టిఒ లాగిన్ లోకే రాలేదన్నారు. ప్రైవేటు నెట్ సెంటర్లలో ఇకెవైసి చేసుకున్నవారందరూ ఎస్‌టిఒ ఆఫీసుకెళ్లి తిరిగి ఒకెవైసి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం తరఫున ఎస్‌టిఒ ధరణి కుమారిని సన్మానించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురు రాజారావు, అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, యర్రమరాజు, బి.సీతారామయ్య, ఎస్‌టిఒ ఆఫీసు ఉద్యోగులు రెడ్డిశేఖర్, బాలసుబ్రమణ్యం, భాస్వంతరెడ్డి, రాజమ్మ, సికిందర్ పాలాన్నారు.



ఎస్‌టిఒతో పెన్షనర్ల సంఘం నాయకులు

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలి : జెవివి



రాకెట్ ప్రయోగం గురించి వివరిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-రాయచోటి

జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేసి సైన్స్ పట్లు ఆసక్తిని చూపాలిని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మధుసూధనరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో వేసవి వినోద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రాజు రాకెట్ ప్రయోగాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ ప్రయోగానికి అగ్గిపుల్లలు, వాడి పడేసిన రీఫిల్ పెన్ను ఉపయోగించారు. కిందికి నిప్పులు చిమ్ముతూ పైకి రిఫిక్ రాకెట్ దూసుకుపోతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని ఆసక్తిని పెంపొందింప చేసింది. జపాన్‌లో రూపొందించిన బుల్లెట్ రైలు యొక్క బౌలింగ్ శాస్త్ర నియమాన్ని ప్రయోగం ద్వారా వివరించారు. ఘన, ద్రవ పదార్థాలలో విద్యుత్ ప్రసరణ అనే అంశానికి సంబంధించి ప్రయోగాలు చేసి, అందులోని నియమాలను వివరించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి భారతం, రామాయణంలోని నీతి కథలను వివరించారు. అనంతరం ఒరిగామి కళకు సంబంధించి రాజశేఖర్ మెలకువలు చెప్పారు. కార్యక్రమం మే నెల 17వ తేదీ వరకు విద్యార్థులకు ఉచితంగా నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రామయ్య తెలిపారు. కార్యక్రమం జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రవీంద్రనాధరెడ్డి, శేషారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలు లేకుండా చూడాలి : గిరీష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఒక్క ప్రసూతి మరణం కూడా సంభవించరాదని ఆ మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పిసిపిఎన్‌డిటి (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ (డిఎల్ఎంఎంఎఎ) జిల్లా స్థాయి కమిటీపై వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయతీ, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బలహీనంగా ఉన్న వారు, అనారోగ్య సమస్యలు ఉన్న మహిళలు ఎక్కువ సార్లు గర్భం దాల్చకుండా ఎఎన్ఎం, ఆశా, వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జరిగిన కొన్ని ప్రసూతి మరణాలపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరణాలకు సంబంధించి తగిన విచారణ జరిపి పరిష్కార చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలను నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ హాస్పిటలలో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరగకుండా తనిఖీలు నిర్వహించి ఏదైనా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. అదేవిధంగా డెకాయ్ ఆపరేషన్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు. బాల్యవివాహాలపై నిఘా ఉంచి అవి జరగకుండా చూడాలని ఇందుకోసం మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎం సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. పిసిపిఎన్‌డిటి చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యులై పనిచేయాలని పేర్కొన్నారు. సమావేశంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయతీ, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెస్ క్రీడలో లిఖిత్ ప్రతిభ

కడప: కడప నగరానికి చెందిన లిఖిత్ చెస్ క్రీడలో అంతర్జాతీయ క్లాసికల్ రేటింగ్ సాధించాడు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మార్చ్ 23 - 30 తేదీల్లో నిర్వహించిన ఢిల్లీ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొని ముగ్గురు అంతర్జాతీయ రేటెడ్ క్రీడాకారుల మీద గెలుపొందడమే కాగా ఇద్దరు అంతర్జాతీయ రేటెడ్ క్రీడాకారుల మీద డ్రాలు చేసి 1066 అంతర్జాతీయ క్లాసికల్ ఫిడే చెస్ రేటింగ్ ను లిఖిత్ సాధించినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీష్ దర్బారి తెలిపారు. ప్రపంచ చదరంగ సమాఖ్య ఫిడె తమ వెబ్‌సైట్‌లో ఈనెల ఇంటర్నేషనల్ క్లాసికల్ చెస్ రేటింగ్ లిస్టులో లిఖిత్ రేటింగ్‌ను ప్రకటించడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు.

కడప కళలకు పంట : 'మూల'


కడప అర్బన్: యోగివేమన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యకారులుగా, కర్నాటక సంగీతకళాకారులుగా, కీబోర్డు వాద్య కళాకారులుగా 150 మంది విద్యార్థులు శిక్షణ పొంది కళాకారులుగా బయట ప్రపంచంలో అడుగుపెడుతున్నారని, ఇక నుంచి కడప కళలకు పంటగా ఉంటుందని యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం అధ్యాపకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఉద్ఘాటించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం కూచిపూడి నృత్యం, కర్నాటక సంగీతం, కీబోర్డు విద్యార్థులకు శ్రీహరి డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రాయోగిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 వార్షిక సంవత్సరానికి గాను యోగివేమన విశ్వవిద్యాలయం ప్రారంభించిన సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశం పొందిన మొదటిబ్యాచ్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అందులో భాగంగా విద్యార్థులు తాము నేర్చుకున్న కళానైపుణ్యాన్ని ప్రదర్శించారని, సంవత్సరకాలం ప్రతి విద్యార్థి ఎంతో కష్టపడి వారు తీసుకున్న కళకు సంపూర్ణన్యాయం చేకూర్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లలితకళల విభాగం అధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, వలసిగాండ్ల సుధాకర్, ఎం.కామేశ్వరి, గజరాంపల్లి వెంకటేశ్వరరావు, వలసిగాండ్ల సుబ్బరాయుడు, కూచిపూడి నృత్యం, కర్నాటక సంగీతం, కీబోర్డు విద్యార్థులు పాల్గొన్నారు.

కళాకారులతో అధ్యాపకులు

14న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టోర్నమెంట్

కడప: ఈనెల 14న ఉదయం 15వ అష్రాఫ్ ప్రసన్న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టోర్నమెంట్ ను కడప నగరంలోని మస్తాన్వలి వీధిలో గల హాల్ ఆఫ్ చెస్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీష్ దర్బారి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 8341255151లో సంప్రదించాలన్నారు.

రూ.60 కోట్ల నీటి పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్యం : టిడిపి



సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రూ.60 కోట్ల వ్యయంతో నిర్మించిన చిప్పిలి తాగునీటి శుద్ధి పథకం నిరుపయోగంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నారు. సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా బుధవారం చిప్పిలి నీటి శుద్ధి పథకాన్ని సందర్శించిన ఆయన నీటి పథకం వద్ద వున్న లోటు పాట్లను చూపుతూ పరిసరాలు, లోనికి వెళ్ళటానికి కూడా వీలు లేకున్నా పిచ్చి మొక్కలు పెరగటం, భవన మొల్డింగ్ పెచ్చులు ఊడి కింద పడ్డాయని పేర్కొన్నారు. కనీసం వాటిని కూడా తీపించలేక పోవటం, వాచ్‌మెన్ లేక వున్న పైపులు, సామాన్లు చోరీకి గురవుతున్నాయన్నారు. ప్రజల దాహార్తికి ఉపయోగపడే ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కానీసం ప్రజలకు మేలు చేయాలని నవాజ్‌బాషాకు సవాల్ చేశారు. కనీస సదుపాయాలు కల్పించక శిథిలావస్థకు చేరుకుంటున్న నీటి పథకం వద్ద పరిశుభ్రత కూడా లోపించటం సిగ్గుచేటన్నారు.

మంత్రి మేరుగు వ్యాఖ్యలు సిగ్గుచేటు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కాన్షీరాం కంటే జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి మేరుగు నాగార్జున వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిఎస్‌పి నాయకులు బందెల గౌతం కుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాన్షీరాంతో జగన్మోహన్‌రెడ్డిని పోల్చడాన్ని మంత్రి అవివేకమన్నారు. చరిత్రలో నిలిచిపోయిన మహాపురుషులైన పూలే, అంబేద్కర్, కాన్షీరాం లాంటి మహనీయులు వారి జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. బహుజన సమాజానికి వారి బతుకుల్లో వెలుగులు నింపిన వారన్నారు. వైసిపి, టిడిపిలో పనిచేసే దళిత నాయకులు తమ సొంత లాభాలు కోసం మహాపురుషులను వారి నాయకులతో పోలిస్తే ఖచ్చితంగా భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బాలాజీ, శ్రీనాథ్, లక్ష్మీపతి, శివ, మహేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు



భూసర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

గట్టులో సమగ్ర భూసర్వే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. బుధవారం మండలంలోని గట్టు పంచాయతీలో సమగ్ర భూసర్వే డ్రోన్ కెమెరా ద్వారా రెవెన్యూ సిబ్బంది ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.కొత్తకోట మాజీ సింగల్ విండో చైర్మన్ ఎస్.సురేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర భూసర్వేని తీసుకురావడం రైతులకు వరంలాటిందని అన్నారు. సమగ్ర భూ సర్వేని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు సర్పంచ్ ఉమా లక్ష్మీనారాయణ, నాయన బావి సర్పంచ్ జయరామరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జి.వి.రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ బి.బయ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి, గుట్టపాళ్యం విశ్వనాథరెడ్డి, కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ బదిలీ

రామాపురం : మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న వైఎస్.సత్యానందంకు బదిలీ ఉత్తర్వులు వచ్చినట్లు తెలిసింది. ఈయన తొమ్మిది నెలలుగా విధులు నిర్వహిం చారు. రామాపురంలో డిటిగా పనిచేస్తున్న అరవింద్ కిషోర్‌కు ప్రభుత్వం అద నపు బాధ్యతలు ఇచ్చినట్లు సమాచారం.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశకి-రామాపురం



విగ్రహ ప్రతిష్టాపనలో ద్వారకనాథ్‌రెడ్డి

మండలంలోని రాచపల్లి గ్రామం, కొవ్వూరి వాండ్లపల్లె దగ్గర ఏర్పాటు చేసిన శ్రీఅభయ ఆంజ నేయ విగ్రహ ప్రతిష్టాపన బుధవారం జరి గింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయ బద్ధంగా ఈ క్రతువు నిర్వహించారు. కనుల పండువగా జరిగిన ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్తలు ఆయనకు స్వాగతం పలికి స్వామి వారి తీర్ధ ప్రసా దాలను అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొవ్వూరి వాండ్లపల్లెలో అభయ అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టిం చడం శుభపరి ణామమన్నారు.

ఇంటర్‌లో జాతీయ భాషకు స్థానం లేదా?

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం రాబోవు విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 294 ఉన్నత పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు ఉన్నతీకరించిందని.. ఇది హర్షించే విషయమైనా హిందీ భాషను విస్మరించిందని ప్రేమ్‌చంద్ హిందీభవన్ సొసైటీ వ్యవస్థాపకులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పటినుండో ప్రభుత్వ కళాశాలల్లో హిందీ భాష ఆప్షనల్ సబ్జెక్టుగా కొనసాగుతూ ఉందని, ఎంతోమంది విద్యార్థులు కళాశాలల్లో హిందీబాషను ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకొని వివిధ ఉపాధి అవకాశాలు పొందారున్నారు. కొత్తగా ప్రభుత్వం ఉన్నతీకరించిన హైస్కూల్‌ప్లస్ పాఠశాలల్లో కూడా హిందీభాష ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

గాలీటమ్మ జాతరలో ఆకట్టుకున్న గొడుగులు

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలో గాలీటమ్మ జాతరకుకు వచ్చిన పెద్ద గొడుగు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలు తమ మొక్కుబళ్లను సమర్పించుకున్నారు. తూముకుంట పంచాయతీ ఎగువములకు చెందిన పెద్ద గొడుగు జాతరకు వేల్పులకు వారిని ఆహ్వానిస్తారు. వారు కార్యక్రమాన్ని చేసుకొని పోయేంతవరకు గ్రామస్తులు వెనువెంటనే ఉండి సహకరిస్తారు.



దుస్తుల నాణ్యతను పరిశీలిస్తున్న ఎంఇఒ రంగనాథయ్య

పుల్లంపేటకు చేరిన ఏకరూప దుస్తులు

ప్రజాశక్తి-పుల్లంపేట

జగనన్న విద్య కానుకల్లో భాగంగా ఏకరూప దుస్తులు పుల్లంపేట మండల ఆదర్శ పాఠశాలకు బుధవారం నాడు చేరినట్లు ఎంఇఒ రంగనాథయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో వీటిని భద్రపరిచామని పాఠశాల ప్రారంభ సమయానికి పాఠశాలలకు చేరవేయాలనే లక్ష్యం ప్రభుత్వం పెట్టుకుందన్నారు. ఏకరూప దుస్తుల నాణ్యతను ఎంఇఒ పరిశీలించినట్లు తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠశాల ప్రారంభం లోనే జగనన్న విద్యా కానుక అందజేయాలని తెలిపారు. విద్యా కానుకల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో శివ ప్రసాద్, ఖాసీం, సిఆర్‌పిలు లీల, కృష్ణయ్య, చిన్నమనెమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ,ఆరవ పల్లెలోని నందలూరు జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్‌టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించనున్నట్లు ఆర్గనైజర్‌లు ముమ్మడి శెట్టి సుధాకర్, పల్లె గ్రీష్మంత రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవపల్లె ప్లే గ్రౌండ్ యూత్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.50,116, ద్వితీయ బహుమతి రూ.30,116 లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

బిసిలకు అన్యాయం : టిడిపి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాష్ట్ర ప్రభుత్వం బిసిలను ఆర్థికంగా, సామాజికంగా అన్యా యం చేస్తుందని, రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా జనాభాగా ఉన్న వెను కబడిన తరగతులకు మూడేళ్ల నుంచి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, చేతివృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బిసిల అభివద్ధి, పురోభివద్ధి లేకుండా పోయిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్ కుమార్‌రెడ్డి విమర్శిం చారు. భాగంగా డిసిఎస్ఆర్ టింబర్ డిపో రామకృష్ణారెడ్డి ఇంటి వద్ద నుంచి ఇదేమీఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిల హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశం లోనూ నిరాదరణకు గురవు తున్నారని అన్నారు. 10 శాతం రిజర్వేషన్ల పునరు ద్ధరణకు శాసనసభలో తీర్మానం చేయాలని, అం దుకు ఎంపీలు పార్ల మెంటులో కేంద్రంపై ఒత్తిడి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోడెల బాబుల్ రెడ్డి, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి 14వ వార్డు మస్తాన్ గోలే 9 వార్డు కరీముల్లా మెరువా మూర్తి , గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, మహేష్, టిడిపి నాయ కులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా సంక్షేమ పథకాలు : 'గడికోట'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదప్రజలకు ఆసరాగా నిలుస్తు న్నాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలం లోని పందిళ్ళపల్లె గ్రామ సచివా లయ పరిధిలోని సోమలవాండ్లపల్లె, రాచపల్లె, హరిజనవాడ, తాటిమాకు లపల్లె, బాలేవాండ్లపల్లె, కుప్పం వాండ్లపల్లె, కొర్లకుంటవాండ్లపల్లె, పందిళ్లపల్లె, కస్పాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్యలతో కలసి గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంక్షేమ పథకాలుతోనే పేదల అభ్యున్నతి జరుగుతోందన్నారు. సోమలవాండ్లపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా వేసిన బోరుకు మోటారును బిగించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. తాటిమాకులపల్లెలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందు తున్న విద్యాబోధన, పౌష్టికాహారంపై ఆరా తీశారు. కుప్పంవాండ్లపల్లెలో రూ.8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణాలను చేపడతామని హామీనిచ్చారు.



గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

కార్యక్రమంలో ఉప మండల అద్యక్షులు సమర సింహారెడ్డి, ఎంపిటిసి ఉదయగిరి ఎల్లమ్మ, సర్పంచ్ పసు పుల సుబ్బమ్మ, తహశీల్దార్ నరసింహులు, ఇఒపిఆర్‌డి పట్నాయక్, ఉద్యాన శాఖ అధి కారి నాగమణి, ఎంఇఒ చక్రేనాయక్, హౌసింగ్ ఎఇ జనార్ధన్, వైసిపి నాయకులు మల్‌రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి,వాలంటీర్లు పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై కక్షసాధింపు మానుకోవాలి



బాధితులను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కురబలకోట

టిడిపి నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్, జంగా రాఘవరెడ్డిలు ధ్వజమెత్తారు. బుధవారం కడప క్రాస్‌లో రోడ్డు పక్కన ఇళ్లు కోల్పోయిన బాధితులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్స రాలుగా ఇళ్లు నిర్మించుకొని ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఉపాది పొందుతూ అక్కడే నివాసముంటున్న పేదల ఇళ్లపై వైసిపి ప్రభుత్వం కసి కట్టుకొని కూల్చడం అన్యాయమని అన్నారు. టిడిపి నాయకులను ఆర్థికంగా దెబ్బకొట్టడమే పనిగా పెట్టుకున్న వైసిపి పెద్దలు పేదలను రోడ్డుపైకి లాగారని ధ్వజమెత్తారు. పోలీసులు ఒక్కరినే పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లడం అంతర్యమేంటని అన్నారు. టిడిపి పేదలకు అండగా.ముందస్తు సమాచారం లేకుండా పేదల ఇళ్లు కూల్చివేయడం బాధా కరంమన్నారు. ఇరవై కుటుంబాలను ఏమాత్రం జాలి, దయ లేకుండా రోడ్డున పడే యడం ఈ నియంత పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. బాధితులను పరామ ర్శించిన వారిలో మాజీ వైస్ యంపిపి వెంకట్రమణారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అమరనాథరెడ్డి, మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, జీవరత్నం, రామచంద్రారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అశోక్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

నాడు-నేడు రెండో విడతలో మంజూరైన పది రకాల పనులన్నింటినీ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 12 వ తేదీ నాటికి మండలంలోని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా పూర్తి చేయాలని రాయచోటి డివిజన్ డిప్యూటీ డిఇఒ వరలక్ష్మి ఆదేశించారు. నందలూరు మండలంలో నాడు-నేడు రెండో విడతలో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం బుధవారం నందలూరు మండల రిసోర్సు సెంటర్లో ఎంఇఒ డి.చెంగల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనులకు రెండవ విడత నిధులు అన్ని పాఠశాలల కు విడుదలైనాయని అన్నారు. స్కూల్ కమిటీల పర్యవేక్షణ లో నాణ్యతగా పనులను చేయాలని, అన్నిరకాల రికార్డులను, రిజిష్టరులను తప్పక నిర్వహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులందరూ ప్రతిరోజూ పాఠశాలల కు హాజరై నాడు నేడు పనులను పర్యవేక్షించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ వరలక్ష్మి

సమావేశంలో ఎఇ రామ్మోహనరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పి పాల్గొన్నారు.

సామాజిక పోరాట యోధుడు పివి రావు



పివి.రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

సామాజిక పోరాట యోధుడు పివిరావు అని మాల మహానాడు నాయకులు తెలిపారు. బుధవారం మాలమహనాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వక్షతన పీలేరులో మాల మహనాడు వ్యవస్థాపకుడు స్వర్గీయ పివిరావు 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాలమహానాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం మొదటి నుంచి పోరాడడమే కాకుండా దేశ అతున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ద్వారా దళితులు కలిసే ఉండాలని తీర్పు తీసుకువచ్చి, ఆ పోరాటంలో తన ఐఎఎస్ ఉద్యోగాన్ని జాతి కోసం తృణ ప్రాయంగా వదులుకొని, ఎస్‌సి వర్గీ కరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లి పోరాడి విజయం సాధించిన పోరాట యోధుడని చెప్పారు. ఈ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలోనే దేశ రాజధాని ఢిల్లీలో తన ప్రాణాన్ని సైతం పోగొట్టుకున్న గొప్ప ఉద్యమ ధీరుడు, మార్గదర్శకుడు పి.వి.రావు అని గుర్తు చేశారు. కార్య క్రమంలో మండల మాలమహానాడు ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్, కార్యవర్గ సభ్యులు గుర్రం లోకనాథం, తుమ్మల సుందర్, గుండ్లూరు రవీంద్ర పాల్గొన్నారు.



ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టుకుంటున్న ప్రజలు


తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలోని ఆర్ఆర్ సెంటర్ వన్ వీధిలో తాగునీటి సమస్యతో సతమతమవుతున్న గ్రామ ప్రజ లు అందరూ కలసి నీటి సమస్యను తల్లెం భరత్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా ఆ గ్రామానికి ప్రతి ఇంటికి నీరు సరఫరా చేశారు. అనంతరం గ్రామ స్తులు మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోకపోయినా భరత్‌కుమార్‌రెడ్డి సొంత ఖర్చులతో మా గ్రామానికి నీరు సరఫరా చేయడం హర్షణీయమన్నారు.

ఎపిఎస్‌పిడిసిఎల్ ఇఇగా మునిచంద్ర

ప్రజాశక్తి-పీలేరు



బాధ్యతలు స్వీకరిస్తున్న మునిచంద్ర

పీలేరు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఎం.ముని చంద్ర బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. ఈయన తిరుపతి కార్పొరేట్ కార్యాల యం నుంచి బదిలీపై పీలేరుకు వచ్చారు. ఇక్కడ ఇఇగా పనిచేస్తున్న సురేష్ కుమార్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, వినియోగదారులకు అందుబాటులో ఉండి మెరుగైన విద్యుత్ సేవలందిస్తానన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇఇని కార్యాలయ అధి కారులు, ఉద్యోగులు, విద్యుత్ యూనియన్ల నాయకులు కలిసి శుభా కాంక్షలు తెలిపారు.

రేపు 'మిట్స్'లో 'టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్'

కురబలకోట : అంగళ్ళు సమీపంలో మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో ఈనెల 12, 13వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఆశ్వ 2023 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. 12న సినిమా హీరో సత్యదేవ్ పాల్గొంటున్నట్లు ఆయన అన్నారు. 13న ప్రముఖ సింగర్స్ అరుణ్ కౌండిల్య, శృతి రంజని, శాండిల్య లు పాటలతో ను, జబర్దస్త్ అభినయ కృష్ణ కామెడీతో అలరిస్తారని చెప్పారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ దీపక్‌లు పాల్గొంటున్నట్లు ఆయన అన్నారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్స్, పేపర్ ప్రెసెంటేషన్, పోస్టర్ ప్రెసెంటేషన్ డాన్స్, సోలో సింగింగ్, ఫ్యాషన్ వాలీబాల్, క్రికెట్, చెస్ మొదలైన పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ పోటీలకు ఇంజినీరింగ్, డిగ్రీ, ఇతర కోర్సులు చదివే వారు కూడా పాల్గొనవచ్చని అన్నారు.

బాధితుడికి పరామర్శ

వీరబల్లి : మండల పరిధిలోని వంగిమళ్ళ పంచాయతీ రామన వాండ్లపల్లికు చెందిన పక్షవాతం బారిన పడిన వెంకటకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి లను బుధవారం సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. తాను అండగా ఉంటానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వైద్యానికి అయ్యే ఖర్చులు అందేలా చేస్తానని హామీనిచ్చారు.

మహా యజ్ఞానికి పసుపులేటి శంకర్‌కు ఆహ్వానం

నందలూరు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఈనెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న మహా యజ్ఞానికి ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాల ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పసుపులేటి శంకర్‌కు జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ అసి స్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ ద్వారా ప్రత్యేక ఆహ్వానం బుధవారం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మన ముఖ్యమంత్రి తలపెట్టిన ఈ మహా యజ్ఞంలో తాను కూడా పాలు పంచుకోవడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు, ఆధ్యాత్మిక సంస్థ సభ్యులు పలువురు శంకర్ కు ప్రత్యేక ఆహ్వానం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రేపు ఉద్యోగ మేళా

కడప : జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని ఓ-బ్లాక్‌లో జిల్లా ఉపాధి కార్యాలయంలో నిరు ద్యోగ యువతకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఎల్ఐసి సంస్థలో రూరల్ కెరీర్ ఏజెంట్స్, సిటీ కెరీర్ ఏజెంట్స్ కోసం పురుష, మహిళా అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ పాసైన 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు.. వీరికి నెలకు వేతనంతో పాటు ఇన్సెం టివ్స్ ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాలను www.ncs.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. పూర్తి వివరా లకు 9908369666 నంబర్‌ను ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

ఎపికి తరలించకపోవడం దురదృష్టకరం : పిసిసి

వేంపల్లె : కృష్ణానది యాజమాన్యం బోర్డు కార్యాలయాన్ని తొమ్మిదేళ్లయినా తెలంగాణా నుంచి ఎపికి తరలించకపోవడం దురదృష్టకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణానది బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విజయవాడలో పెట్టాలని తెలుగు దేశం పార్టీ, విశాఖలో పెట్టాలని వైసిపి బోర్డుకు లేఖలు రాయడం శోచనీయమని అన్నారు. హైదరాబాదులోని జలసౌధలో నిర్వహించే కృష్ణా నది యాజమాన్య బోర్డు 17వ సమావేశంలోనైనా బోర్డు కార్యాలయాన్ని హైదారాబాద్ నుంచి కర్నూల్‌కు తరలించే నిర్ణయాన్ని తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. జగన్‌ను దించుదాం అనే కచ్చితమైన నిర్ణయానికి ప్రజలు ఇప్పటికే వచ్చారని పేర్కొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైవీయూ డీన్ సుబ్బరాయుడు

ఉత్తమ ఫలితాలతో ఉన్నత ఉద్యోగాలు : వైవీయూ డీన్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

విద్యార్థి దశలోనే నైపుణ్యాలు నెరవేర్చుకోవడం వల్ల ఉత్తమమైన ఉద్యోగ అవకాశాలను పొందచ్చని వైవీయూ సిడిసి డీన్ డాక్టర్ సుబ్బరాయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. అనంతరం ప్రాంగణ ఎంపి కలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైవీయూ సిడిసి డీన్ సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ ప్రాంగణం ఎంపికల్లో 19 ప్రముఖ సంస్థలు ఎంపికలు నిర్వహించాయి. సుమారు 712 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలకు హాజరు కాగా వారిలో 309 మంది విద్యా ర్థులు ఉద్యోగాలను పొందినట్లు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.వెంకటప్రసాద్ వెల్లడించారు. వీరిలో 209 మంది సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు పి.శ్రీనివాసులు, చెంగల్‌రాజు, ఎస్ఎన్.శ్రీనివాసులు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అడపాల శివకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రజాశక్తి-కలకడ

విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను వెలికి తీయాలని కలకడ గ్రంథాలయ శాఖ అధికారి అమరనాథ పేర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రమైన కలకడ గ్రంథాలయ శాఖలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో దాగివున్న తెలివితేటలను బయ టకు తీసేందుకు ప్రభుత్వం వేసవి విజ్ఞాన కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలన్నారు. విద్యార్థులకు కథలు వినిపించడం, కథలు చదివించడం, క్యారం బోర్డు ఆడించడం, చెస్ పోటీలు నిర్వహించడం వంటివి విద్యార్థులకు నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహిం చడంతోపాటు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈరోజు నిర్వ హించిన చిత్రలేఖనం పోటీల్లో శశాంక్ అనే విద్యార్థి మొదటి బహుమతి కైవసం చేసు కున్నట్లు ఆయన తెలిపారు. వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేసుకోకుండా గ్రంథా లయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపుకు హాజరై సద్వినియోగం చేసుకోని,విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.

క్రైం కార్నర్

పోలీసుల అదుపులో ముగ్గురు పేకాట రాయుళ్లు

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గురుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి.రామకృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. బుధవారం ఉదయం వెంగంవారిపల్లి పంచాయతీ సైదాపేటకు సమీపంలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. ఆ మేరకు స్థానిక పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గురుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3010 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రామపురం



రామాపురం : గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న ఎస్ఐ

మండలంలోని సరస్వతి పల్లె రోడ్డులో బైక్ అదుపుతప్పి కింద పడ టంతో ఈశ్వరయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయ పడినట్లు పోలీసులు. మండలంలోని రాచపల్లి పంచాయతీ బాల్‌రెడ్డిగారి పల్లి చెందిన ఈశ్వరయ్య మద్యం మత్తులో రామాపురం నుంచి ఇంటికి వెళ్తూ సరస్వతిపల్లె రోడ్డులోని పాల కేంద్రం వద్ద అదుపుతప్పి కింద పడడంతో గాయాలైనట్లు తెలిపారు. అదే రోడ్డుపై వెళుతున్న ఎస్ఐ గమనించి కింద పడ్డ ఈశ్వరయ్యను పోలీసు వాహనంలోనే రాయచోటి ఆస్పత్రి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. **బి.కొత్తకోట :** ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకొంది. ఎస్ఐ రామ్మోహన్ కథనం మేరకు.. కర్ణాటక, కోలర్‌జిల్లా, కొండమర్రికి చెందిన సత్యనారాయణ కుమారుడు ఎస్.కెంపురాజు(29) మంగళవారం కర్ణాటక రాష్ట్రం నుంచి బి.కొత్తకోట సమీపంలోని కంబాలపల్లిలో జరిగిన జాతరకు వచ్చినట్లు తెలిపారు. రాత్రి అక్కడే ఉండి బుధవారం ఉదయం కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు జరుగు సందర్భంలో తన కుటుంబ సభ్యులను బస్సు ఎక్కించి పంపించినట్లు తెలిపారు. సాయంత్రం బైక్‌పై ద్విచక్ర వాహనంలో మార్గమధ్యంలో గుడిపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతనికి ముఖంపైన,తలకి రక్త గాయాలయ్యాయి. సమీపంలో ఉన్న దానవీటా చెక్‌పోస్ట్ పోలీసు సిబ్బంది ప్రమాదాన్ని గమనించి అక్కడికి చేరుకొని, బాధితుడిని 108 అంబులెన్స్ ద్వారా బి.కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం అతని బంధువులు కోలార్ ఆసుపత్రికి ప్రయివేట్ అంబులెన్స్‌లో తీసుకొని వెళ్లినట్లు ఎస్ఐ వెల్లడించారు.

ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని

నిమ్మనపల్లి : ఆటోలో వస్తుండగా మరో ఆటో విద్యార్థినిని ఢీకొన్న సంఘటన బుధవారం సాయంత్రం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. నిమ్మనపల్లి పంచాయతీ బుచ్చిరెడ్డిగారిపల్లెకు చెందిన చలపతి కుమార్తె టి.నందిని(11) స్థానికంగా ఐదవ తరగతి చదువుతుంది. బుధవారం తల్లితో కలిసి బంగారుపాలెం మండలం మొగిలి గ్రామం నుంచి స్వగ్రామానికి వస్తూ, మార్గమధ్యంలోని పిట్టావాండ్లపల్లిలో నిమ్మనపల్లి కు వచ్చేందుకు ఆటో ఎక్కింది. ఆటోలో కుడివైపున కూర్చొని వస్తుండగా కొండయ్యగారిపల్లి సమీపంలో ఎదురుగా వచ్చిన మరో ఆటో పక్కకు తొలిగే క్రమంలో విద్యార్థినిని ఢీకొంది. ఈ ప్రమాదంలో నందిని కాలు విరిగి తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు 108 వాహన సిబ్బంది రెడ్డి జస్వంత్, ఏఎస్ సద్దాం లు విద్యార్థినిని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నాటుసారాను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు చేసి 250 సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. మదనపల్లి మండ లం వలసపల్లి పంచాయతీకి చెందిన కులాయప్ప కుమారుడు గంగరాజు నాటు సారా ప్యాకెట్లుతో అమ్ముతున్న సమయంలో బుధవారం రూరల్ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనివద్ద ఉన్న 250 సారా స్వాధీనం చేసుకొని అతని అరెస్టు చేసినట్లు తెలిపారు.